

విపత్తుల నుంచి ప్రజలను రక్షించడమే కూటమి లక్ష్యం

రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర-యస్.రాయవరం : ప్రజలను విపత్తుల నుంచి రక్షించే విధంగా కూటమి ప్రభుత్వము కృషి చేస్తుందని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం మండలంలోని సముద్ర తీర ప్రాంతమైన వాకపాడు శివారు బంగారమ్మ పాలెం గ్రామంలో పర్యటించారు . గ్రామంలోని తుఫాను సమయంలో తీసుకున్న జాగ్రత్తలు ప్రభుత్వం చేపట్టిన చర్యలు పై మత్స్యకారులను అడిగి తెలుసుకున్నారు .ప్రభుత్వము మత్స్యకారుల కోసం నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ఆదేశించడంతో అందులో భాగంగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కాకుండా విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి కావడంతో రాష్ట్ర రాజధాని లోని తుఫాన్ పై ప్రజలను అప్రమత్తం చేస్తూ సమావేశాలు ఏర్పాటు చేయ దంతో అక్కడ ఉండడం జరిగిందని అన్నారు. అక్కడి నుంచి తాను ఇచ్చిన ఆదేశాలను సూచనలు మత్స్యకారులతోపాటు ప్రజలు పాటించడంతో కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎప్పటికప్పుడు జిల్లా అధికారులతో మాట్లాడటంతో పాటు వాతావరణ శాఖ సూచనలు పాటించడం జరిగిందన్నారు. మత్స్యకార గ్రామంలో మత్స్యకారులతోపాటు ఇతరు ఇతర కులాలకు చెందిన వారికి కూడా ఇదే విధంగా సరుకులు ఇచ్చే ఏర్పాటు చేయాలని గ్రామ పెద్దలు మంత్రి అభ్యర్థించారు ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్తానని హామీ ఇచ్చారు .గ్రామంలోని పర్యటించే సమయంలో పలు పూరి పాకల వద్దకు వెళ్లి వారి పరిస్థితిని చూసి సొంతంగా మంత్రి తమ డబ్బులను ఆర్థిక సాయం చేశారు. పక్కా గృహాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. చేపలు ఎండబెట్టే విధానాన్ని పరిశీలించి ఆ మహిళతో మాట్లాడుతూ సోలార్ ప్యానల్ ద్వారా చేపలు ఎండబెట్టే ప్రక్రియను డి ఆర్ డి ఎ ద్వారా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని పిడి సచిదేవి ని ఆదేశించారు. గ్రామంలో నీరు బయటకు వెళ్లకపోవడం నేవీ సంబంధించి గోడ నిర్మాణం వల్ల నీరు నిలిచిపోతుందని దీనిపై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్వహణ అధ్వానంగా ఉండడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేస్తూ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో నియోజవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ,మండల ప్రత్యేక అధికారి మనోరమ ,తహసీల్దార్ జె .రమేష్ బాబు ,ఎంపీడీవో మీనా కుమారి ,ఏపిఎం శివప్రసాద్ ,సర్పంచ్ మైలపల్లి శ్రీను ,ఎంపిటిసి మాధవ్ ,మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం ,మాజీ ఎంపీపీ వై .వినోద్ రాజు ,పిఎసిఎస్ చైర్మన్ తుమ్మపాల నాగేశ్వరరావు ,గుర్రం రామకృష్ణ , టిడిపి సీనియర్ నాయకులు ఎన్. వెంకట్రాజు, పల్లెల బుజ్జి ,అల్లు నరసింహమూర్తి ,కారే కృష్ణ, ప్రతిపాటి సత్తిబాబు, బోయిన రామ అవతారం ,కరణం శివ ,పడమట సతీష్ ,మండల తెలుగు యువత అధ్యక్షుడు కోడ లోవరాజు , జనసేన నాయకులు ఉమ్మడి సంజీవరావు ,పప్పల శివ తదితరులు పాల్గొన్నారు.

తుఫాను నష్టనివారణలో జిల్లా యంత్రాగానికి అభినందనలు

హోం, విపత్తుల నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర-అనకాపల్లి(రాంబిల్లి): మొంథా తుఫాను కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణనష్టం జరుగకుండా ముందుజాగ్రత్తలు తీసుకున్న జిల్లా యంత్రాగానికి, అహర్నిషలు శ్రమించిన జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ కు అభినందనలు తెలియజేస్తున్నట్లు హోం, విపత్తుల నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. రాంబిల్లి మండలం రజాల అగ్రహారం వద్ద శారదానదికి గండి పడిన ప్రాంతాన్ని పార్లమెంటుసభ్యులు సి.ఎం.రమేష్, జిల్లా కలెక్టరు విజయకృష్ణన్, జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా, స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ. శారదానది గట్టుకు జనావాస ప్రాంతాలలో ఎటువంటి గండ్లు పడకుండా జిల్లా యంత్రాగం కృషి చేసిందని, కాని విపత్కర పరిస్థితులలో రాంబిల్లి మండలం రజాల అగ్రహారం వద్ద శారనానదికి గండిపడిన కారణంగా ఎటువంటి ప్రాణనష్టం జరుగకుండా చర్యలు తీసుకున్న జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, శాసనసభ్యులు విజయ కుమార్ గత రెండు రోజులుగా రాత్రిపగలు ఇక్కడే ఉండి జనావాసాలపైకి నీరుపోకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ గండి వలన సుమారు 400 ఎకరాలు పంటనష్టం జరిగిందని, ప్రాణనష్టం జరుగకుండా పొలాలలో చిక్కుకున్న నలుగురిని రెస్క్యూ బృందాలు రక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 2000 హెక్టార్లలో పంటనష్టం, 100హెక్టార్లతో ఉద్యానపంటలకు నష్టం జరిగిందని, ఎక్కడా విద్యుత్ అంతరాయం రాకుండా ముందుగా అవసరమైన విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ ఫార్మర్స్ సిద్దంచేసుకొని వెంటనే సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. తుఫాను సమయంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ విధుల ను సక్రమంగా నిర్వహిస్తున్న రెవిన్యూ, పోలీసు, ఫైర్, గ్రామీణ నీటిసరఫరా, ఇరిగేషను, వైద్యశాఖ, విద్యుత్ శాఖ, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, పంచాయతీ తదితర శాఖల సిబ్బంది అందరికీ ప్రత్యేక దన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

యుద్ధప్రాతిపదికన గండిపూడ్చివేత పనులు

జిల్లా కలెక్టరు విజయకృష్ణన్

రాంబిల్లి మండలం రజాల అగ్రహారం ప్రాంతంలో మేజరు శారదా నది గట్టు తెగిన ప్రాంతంలో గండి పూడ్చివేత పనులు యుద్ధప్రాదివదికన చేపడుతున్నట్లు జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. గండి పూడ్చివేత పనులను స్థానిక శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ తో కలిసి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మొంథా తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు రైవాడ జలాశయం నుండి అత్యధికంగా 14 వేల క్యూసెక్కులు నీరు విడుదల చేయడంతో శారదానది ప్రవాహం పెరిగి గట్టు తెగిపోవడం జరిగిందని, సుమారు 200 మీటర్లు గండిపడి పరిసర గ్రామంలోనికి నీరు ప్రవేశించిందని, పంటపొలాలు నీటిమునగడం జరిగిందని తెలిపారు. పొలాలలో చిక్కుకున్న నలుగురిని కాపాడడం జరిగిందన్నారు. గండిపూడ్చివేత పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టడం జరిగిందని, 35వేల ఇసుకబస్తాలు సిద్దంచేసి పనులు చేసినట్లు ఆమె తెలిపారు. ముంపునకు గురైన గ్రామాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి నిర్వాసితులకు వసతి ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రభుత్వం ప్రకటించిన సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

శారదా నదిలో గల్లంతైన మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-కే.కోటపాడు: ప్రమాదవశాత్తు గెడ్డలో కొట్టుకుపోయిన మృతదేహం చౌడువాడకు సమీపంలోని రాపేటి వారి కల్లాల వద్ద తుప్పల్లో లభ్యమవటంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. గత మూడు రోజుల నుండి శారదా నది పరీవాహక ప్రాంతం వెంబడి కుటుంబ సభ్యులు గ్రామస్తులు అధికారులు గాలించినా.. మృతదేహాన్ని కనుగొనలేకపోయారు. చౌడువాడకు చెందిన బంటు అప్పలనాయుడు (32) గత మంగళవారం పశువుల మేత కోసం శారదా నది ఒడ్డుకు వెళ్ళగా అప్పటికే నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రమాదవశాత్తు నదిలో పడి కొట్టుకుపోయాడు. ఆ సమయంలో ఎవరు గమనించకపోవడంతో అప్పల నాయుడుని కాపాడలేకపోయారు. పశువులను మేత కోసం తీసుకు వెళ్లిన తన కుమారుడు ఇంటికి చేరకపోవడంతో తల్లి గౌరమ్మ బుధవారం కే కోటపాడు పోలీసులకు సమాచారం అందించింది. శారదా రిజర్వాయర్ గేట్లు ఎత్తడంతో నదీ ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. ఆ సమయంలో నదిలో దిగటానికి ఎవరు సాహసించలేకపోయారు. స్థానిక పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ బృందం నదివద్దకు చేరి చుట్టుప్రక్కల గాలించిన మృతదేహం లభ్యం కాలేదు. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. శుక్రవారం తెల్లవారుజామున నీటి ఉధృతి తగ్గడంతో సమీపంలోని రాపేటి వారి కల్లాల వద్ద తుప్పల్లో మృతదేహం లభ్యమయింది. చౌడువాడ సర్పంచ్ దాడి ఎరుకనాయుడు పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కోటపాడు ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై ధనుంజయ్ తెలిపారు. మృతునికి తల్లి గౌరమ్మ భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి మృత్యువాత పడటంతో తమకు దిక్కేవరంటూ కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు.

తుఫాన్ బాధితులకు ఎమ్మెల్యే రాజు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-చోడవరం : మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలుతో సర్వం కోల్పోయిన తుఫాను బాధితులకు కూటమి ప్రభుత్వం ఆదేశాలుతో చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజుగారు చేతుల మీదుగా శుక్రవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. స్థానిక రేషను డిపో నెం. 2 వద్ద బాధితులకు ప్రభుత్వ రేషను సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో తహాశీల్దారు ఏ. రామారావు, బి.జె.పి. నియోజకవర్గ ఇన్చార్జీ కందర్ప రమణ మూర్తి, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, సకురు కోటేశ్వరరావు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-కోటవురట్ల: మండలంలో వివిధ గ్రామాల్లో శుక్రవారం పారిశుధ్య పనులు ముమ్మరగా సాగుతున్నాయి. మొంథా తుఫాన్ ప్రభావంతో అస్తవ్యస్తంగా ఉన్న మురుగు కాలవలు, తుప్పలు, డొంకలు, నీటి ట్యాంకర్ వద్ద పిచ్చి మొక్కలు తొలగింపు వంటి పనులను చేపట్టారు. డ్రైనేజీలో పూరికి పోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, బీచింగ వేసి పరిసరాలను పరిశుభ్రపరచారు. జల్లూరులో జరిగిన పారిశుధ్య పనలను ఎంపీడీవో చంద్రశేఖర్ డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు పంచాయతీ కార్యదర్శి రఘురాం పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించి సంపద కేంద్రానికి తరలించాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రతను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రజల తాగునీటికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పంచాయతీ కార్యదర్శి ఆయా గ్రామాల్లో పారిశుధ్య పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ ఆదేశించడంతో గ్రామాల్లో పారిశుధ్య పనులను వేగవంతం చేశారు.

రోలుగుంటలో వరి పంటపై క్షేత్ర పరిశీలన



విశాలాంధ్ర-రోలుగుంట: రోలుగుంట మండలంలో వరి పంటల్లో ఆకు ముడత పురుగు, అగ్గి తెగులు ఉధృతి ఎక్కువగా నమోదయ్యాయని మండల వ్యవసాయ అధికారి సిహెచ్.చిరంజీవి తెలిపారు. అగ్గి తెగులు నియంత్రణకు ట్రైసైక్లాజోల్‌ను, ఆకు ముడత పురుగుని అరికట్టేందుకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు. చిరు పొట్ట దశలో ఎకరానికి 20 - 30 కేజీల యూరియా, 20 - 25 కేజీల పొటాష్ తప్పనిసరిగా వేయాలని రైతులకు సూచించారు. వివిఎ రాజేశ్వరి, స్థానిక రైతులతో కలిసి పొలాలు సందర్శించారు.

వరద బాధితులకు అండగా బొడ్డేడ

బొడ్డేడ సొంత నిధులతో భోజనం సదుపాయం ఏర్పాటు

విశాలాంధ్ర-మునగపాక: మేజర్ పంచాయతీ మునగపాక గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావంతో ముంపునకు గురైన ఈతపేట,జగనన్న కాలనీ పూర్తిగా నీటి ముంపుకు గురైన కారణంగా బాధితులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ తమ సొంత నిధులతో వరద బాధితులకు భోజనం సదుపాయం కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు,మాజీ పిఏసిఎస్ చైర్పర్సన్ కోనపల్లి రామ్మోహన్ రావు,11 వ వార్డు సభ్యులు విల్లూరి నాయుడు,ఆడారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సత్యారావు గురు స్వామిని పరామర్శించిన వివిఎన్ఆర్ స్వామి బృందం....

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండలంలో ఏకధాటిగా 40 సంవత్సరాలు పాటు అయ్యప్ప మాలధారణ చేసి ఎంతోమంది అయ్యప్ప భక్తులకు ప్రేరణగా నిలిచిన కరక గ్రామానికి చెందిన గురుస్వామి మాజీ సర్పంచ్ ఎన్నం శెట్టి సత్యరావు గురు స్వామి అనారోగ్య కారణంతో ఈ ఏడాది అయ్యప్ప మాలధారణ చేయలేకపోవడంతో శుక్రవారం ఆయన శిష్యులైన వివిఎన్ఆర్ గురుస్వామి ఆధ్వర్యంలో పలువురు అయ్యప్ప భక్తులు బృందం సత్యారావు స్వామిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప మాల ల ఉన్న మాధుర్యాన్ని మాకు అందించిన సత్యరావు గురుస్వామి త్వరగా కోలుకోవాలని ఆ అయ్యప్పస్వామి ఆశీర్వాదంతో ఆయన ఆరోగ్యం కుదుటపడాలని కోరుకున్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణకై పోరాటమే ఏఐటియుసి కర్తవ్యం

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు

విశాలాంధ్ర-అనకాపల్లి: కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడే ఏఐటియుసి 105 వ్యవస్థాపన దినోత్సవం సందర్బంగా జిల్లా కార్యాలయం వద్ద ఏఐటియుసి పథకాన్ని జిల్లా అధ్యక్షులు పెంటకోట సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయడమే ఏ ఐ టి యు సి ప్రధమ కర్తవ్యం అన్నారు. కార్మికుల పోరాడు సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి కార్మికులను కార్పొరేట్లకు కట్టు బానిసలుగా చేయాలని చూస్తుందని విమర్శించారు. లేబర్ కోడ్ రద్దు చేసే వరకు ఏఐటియుసి సమస్యల పోరాటాల నిర్వహిస్తుందని తెలిపారు. కార్మిక సంఘాలతో చర్చించకుండా శ్రమ శక్తి నీతి- 2025 లేబర్ పాలసీ తీసుకురావడానికి ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు. కార్మికుల పనిగంటలను పెంచి కార్మికుల శ్రమ దోపిడీ చేయడానికి రాష్ట్రంలో అధికార కూటమి కార్మికుల శ్రమ దోపిడీకి పూనుకుందన్నారు మహిళలకు రాత్రిపూట డ్యూటీ పేరుతో యాజమాన్యాలు వేధించడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులకు ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుంది అన్నారు. ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తే ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని ఈ సందర్భంగా ప్రభుత్వాలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు వై ఎన్ బద్రం,విత్తనాల పోతురాజు, వియ్యపురాజు,ఎం సత్తిబాబు కోరిబిల్లి శంకర్రావు, పప్పల ఈశ్వరరావు, బుజ్జి, ఎం సూరిబాబు,నారాయణమూర్తి, వీరు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ..

అసంఘటితరంగకార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలి

ఏఐటీయూసీ నేత కోన

విశాలాంధ్ర-అనకాపల్లి: అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్షణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీ తలుపు లమ్మ తల్లి ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ106వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏఐటీయూసీ జెండాను ఆటో డ్రైవర్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పెద్దిరెడ్ల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్బంగా లక్ష్మణ్ మాట్లాడుతూ 4 లేబర్ కోడ్లను రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను పునరుద్దరించాలని.కార్మికులకు కనీస వేతనం రూ. 26,000/- లు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని.స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించాలన్నారు.ఏపీ ఆటో డ్రైవర్స్ & వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పెద్దిరెడ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ. ఆటో కార్మికులు పిఎఫ్ , ఈఎస్ఐ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అనకాపల్లి లో ఆటోలుకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే వాహనమిత్ర పథకం 2విడుతఅములు చేసి అర్హులైనఆటో కార్మికులు పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వనము హరీష్, నాయకులు శనివాడ శేషు, ఈగల రాజేష్, వియ్యపు హరీష్, బోడి రాజు, దేవర సురేష్, బొజ్జల రమేష్,బత్తినఅప్పలరాజు, గండేపల్లి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రి కి వాహనాల పార్కింగ్ సమస్య

తరచూ ట్రాఫిక్ తో అంబులెన్స్ ల రాకపోకలకు ఇక్కట్లు

రోగుల వాహనాలకై స్థల సేకరణ చేయాలి

మార్కెట్, పార్సిల్ భారీ వాహనాలతో స్తంభిస్తున్న ట్రాఫిక్

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లా కేంద్రంలో గల ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రికి వాహనాల పార్కింగ్ స్థల సమస్య వేధిస్తోంది. అన్ని రకాల వైద్య ఆరోగ్య సౌకర్యాలు ఉన్న పెద్ద ఆసుపత్రి కావడంతో జిల్లా నలుమూల నుంచి భారీ ఎత్తున వందల సంఖ్యలో రోగులు వస్తుంటారు. బంధువులు ద్విచక్ర, ఆటోలు వంటి వాహనాలతో ఆసుపత్రికి చేరుకుంటారు. సరైన పార్కింగ్ స్థలం లేకపోవడంతో వాహనాలు పార్కింగ్ సమస్య అతిపెద్ద సమస్యగా తయారయింది. దీంతో ఆసుపత్రి ఆవరణ లోపల బయట ఎక్కడపడితే అక్కడ అడ్డదిడ్డంగా వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడం సెక్యూరిటీ సిబ్బందికి పెద్ద సవాల్ గా మారింది. ఆసుపత్రి కి సమీపంలో కూరగాయలు, అరటి పండ్లు మార్కెట్, పార్సిల్ సర్వీస్ కార్యాలయాలు, విద్యాసంస్థలు ఉండ దంతో రోజు భారీ వాహనాలు అక్కడకు వస్తుంటాయి. అలాగే ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో ఆక్రమణలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తడం పరిపాటిగా మారింది. నిత్యం అంబులెన్సులు, డాక్టర్ల వాహనాలు, అత్యవసర వాహనాలు ట్రాఫిక్ వలయంలో ఇరుక్కుని సమయానికి చేరుకోలేక పోతున్నారు. దీంతో ట్రాఫిక్ ను సరి చేయడం ఆసుపత్రి వర్గాలకు పెద్ద తలనొప్పిగా మారింది. ఇటు పోలీస్ అటు జీవీఎంసీ పెద్దగా పట్టించుకోకపోవడంతో ఇటు రోగులు అటు ఆసుపత్రి సిబ్బంది నరకం చెవి చూస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులైన ఎంపీ, ఎమ్మెల్యే ఆసుపత్రి పై దృష్టి కేంద్రీకరించి అదనపు స్థలాన్ని పార్కింగ్ కోసం ఏర్పాటు చేసి శాశ్వతంగా సమస్యను పరిష్కరించాలని రోగులు కోరుతున్నారు.

రూ.5 కోట్లు విలువైన పంచాయతీ స్థలం స్వాధీనం

విశాలాంధ్ర-పాయకరావుపేట: పాయకరావుపేట ప్రధాన రహదారిని ఆనుకొని, అతిథిగృహం ఎదురుగా ఉన్న సుమారు రూ.5 కోట్లు విలువచేసే సుమారు 520 గజాల పంచాయితీ స్థలాన్ని ఇంచార్జి పంచాయితీ కార్యదర్శి, డిప్యూటీ ఎంపీడీవో డేవిడ్ స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న స్థలంలో బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో డేవిడ్ మాట్లాడుతూ 1985లో పెదిరెడ్డి సూర్యకాంతం 1.74 ఎకరాలలో లేఅవుట్ వేసి పంచాయితీకి 520 గజాల స్థలం ఇచ్చినట్లుగా పంచాయతీ రికార్డుల్లో నమోదు అయిందని తెలిపారు. కాలక్రమేణ లేఅవుట్ వేసిన యజమానులతో కొందరు వ్యక్తులు అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకొని, రికార్డులు తారుమారు చేసి ఇతరులకు అమ్మేశారని తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు పి.జి.ఆర్.ఎస్. లో పాయకరావుపేట కు చెందిన ఇంజరపు నరసింహమూర్తి, ముక్కుడుపల్లి నాగరాజు ఫిర్యాదు చేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు సర్వేలు నిర్వహించారని తెలిపారు. పంచాయితీ స్థలాన్ని ఆనుకుని పుంత రోడ్డు ఉందని, పుంత రోడ్డు ఆక్రమణకు గురైందని తెలిపారు. పంచాయతీ స్థలంలో బోర్డులు ఏర్పాటు చేశామని, పుంత ఆక్రమణలు తొలగిస్తామని తెలి పారు. ఇప్పటికే పాయకరావు పేటలో వేసిన లేఔట్లలో పంచా యితీకి కేటాయించిన స్థలాలలో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు బోర్డులు ఏర్పాటు చేసామని డిప్యూటీ ఎంపీడీవో డేవిడ్ తెలిపారు.

ముంపు ప్రాంతాల పరిశీలించిన ఎంపీ డా.సియం రమేష్

ఎమ్మెల్యే సుందరపు వరద

విశాలాంధ్ర-యలమంచిలి: ఎలమంచిలి, నియోజకవర్గంలో రాంబిల్లి మండలం వరద నీటి ఉధృత కారణంగా ఎలమంచిలి నియోజకవర్గం లో ప్రవహిస్తున్న మేజర్ శారద, మైనర్ శారద గట్లు గండ్లు కొట్టి కొన్ని గ్రామాల నీట మునగగా, వరి పంటలు నీట మునిగి రైతులకు అపర నష్టం వాటిల్లింది. ఈ గండ్లకు శుక్రవారం ఉదయం నుండి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ ఆధ్వర్యంలో అధికారులు గోనె సంచల్లో ఇసుక ఎత్తించి గండ్లను పూడ్చే వారు ఏర్పాట్లు ఉన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ సంస్థ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు, కూటమి నాయకులు తదిర్లు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో డిపిఓ పర్యటన

విశాలాంధ్ర-పాయకరావుపేట: జిల్లా పంచాయతీ అధికారి సందీప్ పాయకరావుపేటలో పర్యటించారు. తుఫాన్ తర్వాత పాయకరావుపేట లో పారిశుద్ధ్యం పనులు నిర్వహణ, తాగునీరు పథకాల అమలు తీరుపై పరిశీలించారు. పట్టణంలోని పలు వీధులు తిరుగుతూ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో డేవిడ్, పంచాయతీ కార్యదర్శి వై.సత్యనారాయణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చయ్య పేటలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపడుతున్న ఎంపీడీవో...

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండల కేంద్రం బుచ్చయ్యపేటలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉంది అని ఇటీవల విశాలాంధ్ర పత్రికలో వచ్చిన శీర్షిక మేరకు స్థానిక ఎంపీడీవో శివప్రసాద్ నారాయణ స్పందిస్తూ జెసిబి సహకారంతో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. నీరు నిల్వలు లేకుండా ఉండే విధంగా వీధి కాలువలు మట్టితో మూసుకుపోయి రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తుండడంతో వీధి కాలువలను జెసిబి సహకారంతో ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా బుచ్చయ్యపేట సహకార సంఘ కోఆపరేటివ్ అధ్యక్షులు దొంకిన అప్పలనాయుడు, స్థానిక పంచాయతీ కార్యదర్శి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

శారదానది ఉగ్ర రూపానికి నష్టాలను.. పరిశీలిస్తున్న ఎంపీ, హోం మినిస్టర్, కలక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ

విశాలాంధ్ర-యలమంచిలి : రాంబిల్లి మండలం కొప్పుకొండ పాలెం వైలోవ ప్రాంతంలో తుఫాను ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించిన హోం మంత్రి అనిత. ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్, ఎస్పీ ఉన్నత అధికారులు మొంథా తుఫాన్ ప్రభావంతో ప్రవహిస్తున్న శారదా నది. రజాల సమీపంలో గండి పడ్డ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి అనిత. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న మంత్రి. అధికారులకు పలు సూచినలు చేసిన మంత్రి అనిత. ఎన్డియే ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

మొంథా తుఫాన్ ప్రభావంతో మునగపాక ఆవ కాలువకు గండి

వైసీపీ అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ

విశాలాంధ్ర-మునగపాక: మొంథా తుఫాన్ కారణంగా మునగపాకలో ఆవ కాలువకు గండి పడింది.దీంతో ఈతపేట,ఎస్సీ కాలనీ,జగనన్న కాలనీలు నీటి ముంపునకు గురయ్యాయి.ఈ మేరకు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి,అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ ముంపు ప్రాంతాలలో పర్యటించారు.కాలనీవాసులను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు భోజనం వసతిని తమ సొంత నిధులతో ఏర్పాటు చేస్తామన్నారు. మునగపాక తహసీల్దార్ సత్యనారాయణతో మాట్లాడి ముంపు బాధితులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కోనపల్లి రామ్మోహనరావు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని అమృతపురం గ్రామం లో బీజేపీ సీనియర్ నాయకులు గొటివాడ సామ్రాట్ కుమార్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెందుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డి రామునాయుడు, బిజెపి సీనియర్ నాయకులు గోటివాడ సామ్రాట్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సామ్రాట్ కుమార్ మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ప్రజలందరి గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచిపోయే వ్యక్తి అని, సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ తన చాణక్య నీతితో 562 సంస్థానాలను విలీనం చేసి భారతదేశాన్ని ఒకటిగా చేసారు అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చం నాయుడు, బీజేపీ నాయకులు ఆకాష్ కుమార్, పెంటరావు, ఈశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న మొక్కలు తొలగింపు

విశాలాంధ్ర-అనకాపల్లి: ఇటీవలే తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాల భారీగా వర్షపునీరు తోటదా వద్ద ఉన్న డమ్ వద్దకు భారీగా చేరుకున్న వరద నీరు వెళ్లుటకు మొక్కలు,చెట్లు అడ్డుగా ఉన్న కారణంగా అనకాపల్లిలో ఉన్న ఆవ ప్రాంతంలో పంటపొలాలలో వరద నీరు నిలిచిపోయింది. ఇది గమనించిన రైతులు,80వ వార్డు వైస్సార్సీపీరైతు నాయకులు కర్రి మోదీ నాయుడు, ఆళ్ల గణేశ్.. యువ నాయకులు కర్రి రుద్రి , దొడ్డి సాయి, కాండ్రేగులశ్యామ్ . కాండ్రేగుల దేవ.తులసి డామ్ ప్రాంతంలో అడ్డంగా ఉన్న వాటిని తొలగిస్తున్నారు.

విశాలాంధ్ర అనకాపల్లి
పేజి 2
శనివారం 1, నవంబర్ 2025

నారాయణలో స్టూడెంట్ బిలీడ్ కాన్ఫరెన్స్

విశాలాంధ్ర -అనకాపల్లి: స్థానిక నారాయణ (ఈ ఎస్ సి ఎస్) పాఠశాలలో విద్యా సృజనాత్మకతకు నూతన దిశను చూపుతూ శుక్రవారం అద్భుతంగా "స్టూడెంట్‌బిలీడ్ కాన్ఫరెన్స్'' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రామా , డీజీఎంహనుమంతరావు , ఏజీఎం శివరామ్ , ఆర్%ఒ%డి మోహిని, కోఆర్డినేటర్ నజ్ని పట్టణ్ , ఆర్ ఐ రవికుమార్ , ప్రిన్సిపాల్ కె..రాజా ఈ%-%చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ శివగంగమణి అతిథులుగా విచ్చేసి కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చారు. .ఒక కొత్త ఉత్సాహంతో మొదలైన ఈ కార్యక్రమం, ప్రథమ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులు కలిసి జరుపుకున్న స్ఫూర్తిదాయక విద్యా ఉత్సవంగా మారింది. ప్రిన్సిపాల్ కె.రాజా మాట్లాడుతూ. "స్టూడెంట్‌బిలీడ్ కాన్ఫరెన్స్" కార్యక్రమం అంటే విద్యార్థులే తమ అభ్యాస ప్రయాణాన్ని తల్లిదండ్రుల ముందుంచే ఒక ప్రత్యేక వేదిక.ప్రతి తరగతి గదీ చిన్న ప్రదర్శనశాలలా మారి, మొదటి సెమిస్టర్ సిలబస్ ఆధారంగా తయారుచేసిన మోడల్స్, చార్ట్స్ , ప్రాక్టికల్ డెమోన్‌తో కళకళలాడింది. తల్లిదండ్రులు గదుల్లోకి వచ్చి తమ పిల్లలు నేర్చుకున్న విషయాలను ఆత్మవిశ్వాసంగా వివరించడాన్ని చూసి ఆనందం పడ్డారు. విద్యార్థుల సృజనాత్మకత, వివరణా నైపుణ్యం , విషయ అవగాహన ప్రతి మూలలో ప్రతిఫలించింది. కార్యక్రమానికి మరింత అందం చేకూర్చుతూ ప్రత్యేక "డిస్నీ జోన్" లో సంవత్సరమంతా నిర్వహించిన వివిధ కార్యకలాపాలు చక్కగా ప్రదర్శించబడ్డాయి. మరింత ఉత్సాహంగా రూపొందించిన "ఫన్ జోన్" లో తల్లిదండ్రులు పిల్లలతో కలిసి ఆటల్లో పాల్గొని ఆనందోత్సాహంగా గడిపారు. మొత్తం క్యాంపస్ అంతా నవ్వులు, విద్యా తపన, ఆసక్తి , సృజనాత్మక ఉత్సవంతో నిండిపోయింది. ఈ కార్యక్రమం పాఠశాల విద్యార్థులకు ఒక మరపురాని అనుభవంగా

తుఫాన్ బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలి

- సిపిఎం పార్టీ మండల కన్వీనర్ ఎస్.బ్రహ్మాజీ

విశాలాంధ్ర-మునగపాక: మొంథా తుఫన్ కారణంగా పనులు లేక ఇంటికి పరిమితమైన వ్యవసాయ కూలీలకు,సన్న చిన్న కారు రైతులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ ఎస్.బ్రహ్మాజీ డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక "జగ్గప్ప గారి ఇస్తవ",జగనన్న కాలనీ,యాతపేట,ఎస్సీ కాలనీలో ముంపు ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా వ్యవసాయ కూలీలతో పాటుగా,రైతులు అపారంగా నష్టపోయారు అన్నారు.వరి నీట మునిగి కుళ్లిపోయే పరిస్థితి ఉందన్నారు.వర్షాల కారణంగా పొలాల్లో గడ్డి కుళ్ళి పశువులకు దానా లేక పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.పాడి రైతులకు పశుగ్రాసం పంపిణీ చేసి ప్రభుత్వం ఆదుకోవలసిన పరిస్థితి ఉందన్నారు. అధికారులు తక్షణమే ముంపు ప్రాంతాలను పరిశీలించి తీవ్రంగా నష్టపోయిన చెరకు రైతులకు ఎకరాకు రూ.50 వేలు,వరి పంటకు రూ.25 వేలు పరిహారం అందజేయాలని, అదేవిధంగా జగనన్న కాలనీ,యాతపేట,ఎస్సీ కాలనీల వరద బాధితులకు తక్షణ సాయం కింద 50 కేజీల బియ్యం,నిత్యవసర వస్తువులతోపాటు ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సంఘం అధ్యక్షులు ఆదారి మహేష్, సిపిఎం నాయకులు పెంటకోట సత్యనారాయణ,టెక్కలి జగ్గారావు,టెక్కలి దేవకి,రైతులు పాల్గొన్నారు.

శిధిలమైన రోడ్లు వెంటనే వేయాలి

- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గనిశెట్టి డిమాండ్

విశాలాంధ్ర-పరవాడ: పరవాడ ప్రాంతంలో శిధిలమైన మెయిన్ రోడ్లను వెంటనే వేయాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సినిమా హాల్ కూడలిలో శుక్రవారం సీటు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ లంకెలపాలెం నుండి పరవాడ, ఉక్కు నగరం నుండి పరవాడ, అచ్యుతాపురం రోడ్లు శిథిలమై భారీ గోతుల్లో పడి ద్విచక్ర వాహనదారులు, కార్లు, ఆటోలు ప్రమాదాలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బొగ్గు, ప్లయాస్ లారీలు అధికలోడ్లతో ఈ మార్గం నుంచే రాకపోకలు సాగించడంతో రోడ్లు శిథిలావస్థకు గురవుతున్నాయన్నారు. వెంటనే ఆర్టీవో, పోలీస్ అధికారులు ఈ లారీలపై కేసులు నమోదు చేయాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసి రోడ్ల నిర్మించాలన్నారు. గతంలో చంద్రబాబు పరవాడలో అట్టహాసంగా గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. తూతూ మంత్రంగా గుంతలు పూర్చడం కాకుండా రోడ్ల నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారీ ఎత్తున ఆందోళన చేపట్టవలసి వస్తుందన్నారు. బూడిద, బొగ్గు లారీలను ఈ మార్గం గుండా రాకుండా అధికారులు నిలుపుదల చేయాలని అధిక లోడ్లు వేస్తున్న లారీ యాజమాన్యాలపై కేసులు నమోదు చేయకపోతే ప్రజాసంఘాలుగా మేమే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొల్లి అప్పారావు, గండి శ్రీనివాసరావు, బి. అప్పలనాయుడు, సిహెచ్ వెంకునాయుడు, రెడ్డి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవంపై మండల స్థాయి ఆటలు పోటీలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండల స్థాయి రాజ్యాంగ దినోత్సవం పోటీలు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ లు ఎస్.లక్ష్మణరావు, ఎం జె రవీంద్రబాబు అధ్యక్షతన మండల స్థాయి రాజ్యాంగ దినోత్సవ పోటీలు నిర్వహించారు. మండలంలో ఉన్న పాఠశాల లోని ఎనిమిది నుండి పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల స్థాయిలో వ్యాసరచన,వ్యక్తిత్వం, క్విజ్, పోటీలో నిర్వహించారు. ఈ పోటీలలో వ్యాసరచన పోటీల్లో మల్లనాయుడుపాలెం జడ్పీ హైస్కూలు పి హేమశ్రీ , వ్యక్తిత్వం పోటీల్లో సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కే స్వరూప, క్విజ్ పోటీలలో ఏపీఎస్డబ్ల్యూఆర్ గురుకుల్ విద్యార్థి జే నిషాల్ నిలిచారని ఎంఈఓ తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.ఈ విజేతల ముగ్గురు సబ్బవరం మండలం తరపున నియోజవర్గ స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పి లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వారీగా అన్ని పంటలకు అవసరమైన ఇన్పుట్స్ బీఆర్‌సీలో అందుబాటులో ఉండాలి

డి.పి.ఎం లచ్చన్న

విశాలాంధ్ర -మునగపాక: మండలం చూచుకొండ కొండ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లచ్చన్న చేతులు మీదుగా విఘ్నేశ్వర బయో రిసోర్ సెంటర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వారీగా పంటల వారీగా కావాల్సిన అన్ని రకాల ఇన్పుట్ ముందుగానే తయారుచేసి సెంటర్లో అందుబాటులో ఉంచాలని తెలియజేశారు.రైతులతో తుఫాను తరువాత పంటలో వచ్చే తెగుళ్ల గురించి రైతులకు తెలియజేసి జిల్లేడు కషాయం,దశపర్ని ఇంగువతో కలిపి స్ప్రే చేయాలనీ అన్నారు.సేంద్రీయ పోటాస్ స్ప్రే చేయడం వల్ల పంట గరుకు ఏర్పడి పురుగుల ఆశించే అవకాశం ఉండదని మరియు పోల్లు గింజలు రావని తెలియజేశారు.ఈ కషాయాలు ద్రావణాలు అన్ని కూడా గ్రామంలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంలో దొరుకుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్డి సూరి అప్పారావు,ఎంపీటీసీ కిరణ్, మాజీ ఎంపీటీసీ మారిశెట్టి వెంకటరమణ,గ్రామ పెద్దలు,రైతులు,మహిళా సంఘాల సభ్యులు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు,గ్రామస్తుల చొరవతో తోటాడ రిజర్వాయర్ లో పూడిక తొలగింపు

విశాలాంధ్ర-మునగపాక: 'మొంథా'తుఫాను ప్రభావంతో తోటాడ రిజర్వాయర్ వద్ద పూడికల తొలగింపును శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులగా తుఫాను ప్రభావంతో వర్షాలు కురవడం కురవడంతో చుట్టుపక్కల ఉండే ప్రాంతాల నుండి వరదనీరు వచ్చి చేరడంతో రిజర్వాయర్ కాలువలలో పూడిక ఏర్పడిందని వాటిని తొలగించకపోతే చెత్త పేరుకొని పంట పొలాలకు నీటి పారుదలకు ఆటంకం ఏర్పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.అందుచేత గ్రామ ప్రజలు రైతులు సమిష్టిగా పూడిక తీసే పని చేపట్టడం జరిగిందని దీనివలన అవఖండంలో ఉన్న వందల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు.వరిచేలు మొక్క దశలో ఉండడం చేత ఈ పూడిక తీయడం ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో విల్లూరి పైడిరావు,కాండ్రేగుల విశ్వేశ్వరరావు, ఆవకాలువ ఆదారి ఆనంద్ సన్యాసినాయుడు,కర్రి జోగి నాయుడు,కర్రి ఈశ్వరరావు,కర్రి మోది నాయుడు,శిలపరశెట్టి బాబి,పొలిమేర గొల్ల బాబు,కర్రి గుణ,బొట్టా చిన్ని యాదవ్,కర్రి రమేష్,గోవింద్, కర్రి కృష్ణ,రైతు సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆరిపాక పాఠశాలకు మాక్ డ్రిల్ సామగ్రి వితరణ

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని ఆరిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 8 వేలు విలువ చేసే మాక్ డ్రిల్ సామగ్రి,రెండు సైడ్ డ్రమ్స్ పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు రాళ్లపల్లి శారద ప్రసాద్,వ్యాయామ ఉపాధ్యాయుడు కుమారుడు దొర లలు విరాళంగా శుక్రవారం అందజేసినట్లు ఎంఈఓ-2 ఎం.జే. రవీంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ- 2 ఎం. జే రవీంద్రబాబు , పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఎం. యోగి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

మత్స్యకారులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి

మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు

విశాలాంధ్ర -పాయకరావుపేట: తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన మత్స్యకారులను, రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని వైసిపి పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు డిమాండ్ చేశారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు ఆధ్వర్యంలో మండలంలోని వెంకటనగరం గ్రామంలో పర్యటించి, మత్స్యకారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు, ధనిశెట్టి బాబూరావు, జడ్పీటిసి లంకా సూర్యనారాయణ, జగతా శ్రీను, మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావు, ఇసరపు తాతారావు, దేవవరపు వెంకటేశ్వరావు, సర్పంచులు కోడా కోటేశ్వరరావు, పన్నీరు పాపారావు, మేడిశెట్టి రామగోవింద్, యజ్జల సత్యనారాయణ, చేపల తాతాజీ, పందిరి ధర్మాజీ, రామాల శ్రీను, పక్కుర్తి లోవ కుమార్, ఏ. సత్తిబాబు, జి. జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు స్థానిక తహసీల్దార్ బి. చిన్నికృష్ణ తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ బి. చిన్నికృష్ణ, సిఐ జి.రామ చంద్రరావు పాల్గొని తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మండలంలోని గొర్లివానిపాలెం గ్రామంలో 12 మందికి,గుల్లేపల్లి 11, మల్లు నాయుడుపాలెం 5,రాయపుర అగ్రహారం 19,టెక్కలి పాలెం 2 మందికి 25 కిలోలు బియ్యం, ఒక కిలో కంది పప్పు, ఒక కిలో నూనె, ఒక కిలో పంచదార,ఒక కిలో ఉల్లిపాయలు, ఒక కిలో బంగాళదుంపలు నిత్యావసర సరుకులను పంపిణీ చేసినట్లు తాసిల్దార్ బి. చిన్నికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఆర్ఐ రాజేశ్వరి,ఆర్ ఐ బి.వీరయ్య,విఆర్వోలు ఎస్.ఎం. నాయుడు, ఎస్. కామరాజు, శేఖర్ రావు, జనసేన నాయకులు పిల్లల అప్పల నాయుడు, సర్పంచ్ లు డి.ప్రసాదరావు, గోంప సత్యవమ్మా నాయనప్ప, బండారు మంగ శ్రీను, ఎంపీపీ బోకం సూర్యకుమారి రాము నాయుడు, ఎంపీటీసీ చైతన్య, పి.ఎల్లాజీ, ఆయా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వృద్ధుడిని గాయపరిచిన వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర -పాయకరావుపేట: మండలంలోని మాసాహెబ్ పేట గ్రామంలో బంటుపల్లి అయ్యారావు పై దాడి చేసి గాయపరిచిన అదే గ్రామానికి చెందిన తిరంశెట్టి సత్యనారాయణ ను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు సీఐ జి.అప్పన్న తెలిపారు. గ్రామంలో పక్క పక్కన ఉండే వీరిద్దరికీ నీరు వెళ్లే మార్గం విషయమై ఇద్దరి మధ్య వివాదం జరిగినట్లు తెలిపారు. ఆగ్రహించిన సత్యనారాయణ కత్తి తీసుకుని అయ్యారావు పై దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్యనారాయణ ను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు సిఐ అప్పన్న తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లబాయ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-సబ్బవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా, చరిత్ర శాఖా మరియు జాతీయ సేవా పథకం వారు సంయుక్తంగా సర్దార్ వల్లబాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని సర్దార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక భారతదేశానికి, అఖండ భారత సమైక్యతకు, సర్దార్ ఉక్కు పిడికెల బిగించి, స్వదేశీ సంస్థానాలను, భారతదేశం లో విలీనం చేయడం వలన, ఈరోజు భారతీయ ప్రజలందరూ వారి త్యాగాన్ని, దేశభక్తిని, కొనియాడారు. ప్రతి ఒక్కరూ సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క చరిత్రను, వారి త్యాగాన్ని తెలుసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం, విద్యార్థులు సమైక్యత ప్రతిజ్ఞ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్- ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. సత్యనారాయణ, మరియు కళాశాల చరిత్ర అధ్యాపకులు, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డాక్టర్ గణేష్.లెక్కల తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా కూటమి సర్కార్

రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-మునగ పాక: మేజర్ పంచా యతీ మునగపాక గ్రామంలో సంత బయలు ఎస్సీ కాలనీ, యాత పేటవీధులలో వరదవల్ల పూర్తిగా మునిగి పోయిన పరిసరాలలో రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజక టీడీపీ సమన్వయకర్త ప్రగడ నాగేశ్వరరావు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా బాధితులతో నాగేశ్వరావు మాట్లాడుతూ వరద బాధితులను పూర్తిగా ఆదుకుంటామని,అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని,ఏ ఒక్కరిని నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ,రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆదారి మంజు,రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ,పిఎసిఎస్ చైర్ పర్సన్ విల్లూరి నర్సింగరావు,యలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరిశెట్టి అప్పలనాయుడు,ఆదారి లక్ష్మణరావు, బీలా లక్ష్మణరావు,ఆదారి జగన్నాధరావు,కాండ్రేగుల వెంకటరమణ,కట్టుమూరి చిత్తేశ్వరరావు, బొద్దపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.